# ప్రిడిక్షన్

'ఎక్కడికెళ్లొస్తున్నారు సార్ వారూ?... సారీ శ్రీవారూ? ఇప్పుడు టైమెంతైందో తెలుసా?... నడిచివచ్చారా? ఆటోలో వచ్చారి?... సిటీబస్‌లోనా?..' గుమ్మంలోనే నిలేసి స్వాతి ప్రశ్నల వర్షం కురిపించింది.

'తప్పుకో... లోపలికి రానీ...' నొసలు చిట్లించి విసుగ్గా మాట్లాడాడు శ్రీరామ్.

'నో!..వీల్లేదు..' పెళ్లి అయ్యాక గృహప్రవేశం నాడు పేర్లు చెప్తేగాని నూతన వధూవరులను పోనివ్వనన్నట్టు... సీరియస్తోంది.

'అంటే?... బైట వీధి అరుగుమీదే నైటౌట్ చెయ్యమంటావా...' చిరాకుగా అన్నాడు.

'ముందుగా నా క్వశ్చన్‌కి ఆన్సర్ ఇవ్వాలి! తర్వాతే ఇంట్లోకి.. లేకుంటే బైటికే...' వాకిలికి అడ్డుగానిల్చింది.

'ఓ వందప్రశ్నలేసి ఆబ్జెక్టివ్ టైప్‌లో ఆన్సర్ 'యస్ ఆర్ నో' టిక్ చేయమన్నట్టు ఏమిటీ ఎగ్జామినేషన్? చూడూ... నా జేబులు ఖాళీ! ఇంట్లోకెళ్లి ఓ వంద తెచ్చి ఆటోవాడికిచ్చిపంపు...! స్వాతి అడ్డుపెట్టిన చేతిని నెట్టుకజోరబడాలని విఫల యత్నం చేశాడు.

'అర్థమైంది! కంట్రీ క్లబ్ నించేగా రావటం?-'

'ఏం? రేపటినుండి నువ్వూ వస్తావా?

'మొగుడా... బీసీరియస్'

'కోపమొచ్చిందా డియర్ డాంకీ?-'

'అదే అలా నోరు పారేసుకోవడమే నాకు నచ్చదు ఊ... లోపలికేడవండి! ఈ పూట పొయ్యిలో పిల్లి లేవలేదు. మీకు ఉపోష్యమే....' అడ్డుతొలుగుతూ మాట్లాడింది.

'మైడియర్ సత్యభామా... ఏలనీకీ అలక?-'హాట్ హాట్‌గ రెండు ఆమ్లెటువెయ్. మింగి పడుకుంటాను. ఏమీ తినకుండా ఎమ్టీస్టమక్‌తో పడుకుంటే నిద్ర పట్టేడవదు..'

'మీది కంఠశోషే!... వంటమనిషి వెళ్లిపోయింది. నేనే ఏం చేయద్దన్నాను. మీరు గంట తరబడి సినిమా డైలాగులు చెప్తూంటే... వినే ఓపిక లేదు. నిద్రొస్తోంది. వెళ్లిపడుకుంటాను...' బెడ్‌రూమ్‌లోకి ఎళ్లి తిరిగొచ్చింది స్వాతి.

'అయితే... నాకేం చేసిపెట్టనంటావ్ - మొగుడి కడుపు మాడ్చే భార్య పతివ్రత కాలేదే... భర్తను గౌరవించటం... పూజించటం... కడుపునిండా తిండి పెట్టటం... రోజుకో

అయిదువేలు పాకెట్ మనీ లాంటి సత్కార్యాలు చేయలేదనుకో వచ్చే జన్మలో పిశాచివై పుడతావ్...'

'మీ తిట్లు దీవెనలు ఆపి ఇంద... ఈ వంద పట్టుకెళ్లి ఆటోవాడికి ఇచ్చేసి రండి!...'

'దీన్తోపాటు మరో వంద ఇచ్చావంటే అలా ఇరానీ హోటలుకెళ్లి పరోటాలు చికెన్‌తో కడుపినిండా తినేసి నా క్షుద్భాధ తీర్చుకొని వస్తానే...'

'ఇలా కాకాపట్టి పట్టీ... బ్యాంకు బాలెన్స్ ఖాళీ చేసేస్తున్నారు. ఇక లాభంలేదు. మీ పనిపట్టాల్సిందే.

స్వాతి చెప్పేది విన్పించుకోకుండానే వీధిలోకి నడిచి ఆటోవాడికి డబ్బులిచ్చి పంపించి తిరిగి లోనికొచ్చాడు శ్రీరామ్.

'ఇదిగో స్వాతీ... భర్తనిల బాధపెట్టావంటే నీ భరతం పట్టాల్సివస్తుంది. కోటీశ్వరుడైన మీనాన్న మన పెళ్లి అయ్యాక మనిద్దరినీ విడికాపురం ఎందుకు పెట్టించాడో తెలుసా?- కష్టానికి సుఖానికి నాకెలాంటి లోటూ రానీయవని... నన్ను నెత్తినపెట్టుకు చూచుకుంటావనీ! నువ్వేమో నన్నీవిధంగా రాచిరంపాన పెట్టటం మహాపాపమే ఇల్లాలా...'

'మీ అఘోరింపు చూడలేక చస్తున్నాను. ఫ్రిడ్జ్‌లో దోసెపిండి వుందని వంటావిడ చెప్పింది. దాంతో నాలుగు దోసెలు వేసుకుతిని... నన్ను డిస్టర్బ్ చెయ్యకుండా నిద్రపోయేడు...' ఆవలింతలు ముంచుకొస్తున్నందున తన గదిలోకెళ్లి బెడ్‌మీద వాలిపోయి గుర్రు పెట్టింది స్వాతి.

X X X

మనసుకి ఇష్టంలేకున్నా... మామ మహాశయుడు కోటీశ్వరుడు కదాని... ఎలాగో అంతరాత్మకు సిద్ది చెప్పుకుని స్వాతి మెళ్లో తాళి కట్టి ఇల్లరికమొచ్చాడు శ్రీరామ్.

ఎంతో ఆశపడి అత్తారింట్లో అడుగుపెట్టిన శ్రీరామ్‌కు అన్నీ అపశకునాలే!- మూడు నిద్రలు కాగానే నూతన వధూవరులను మరో ఇంట్లో విడి కాపురం పెట్టించాడు.

స్వంత కంపెనీలకు ఛేర్మన్ మామగారే అయినా అన్ని క్వాలిఫికేషన్లూ వున్న తనను ఎం.డి.ని చెయ్యకపోతాడా అనుకున్నాడు.

తన ఆశ నిరాశే అయింది. వూహలు తల్లకిందులైనయ్. మామ మీద పీకల దాకా కోపమొచ్చింది. ఇంత పిసినారివాడు ఎన్నాళ్లు బ్రతకపోయాడు? అర్ధాంతరంగ

రసీమని ఏ ఫైట్ యాక్సిడెంట్‌లోనూ హరీ అనకమానడు! అప్పుడు మామ యావదాస్తికి తానే ఏకైక వారసుడు అవటం ఖాయం.

ఆలోచన బాగానే వుంది కానీ... సర్వహక్కులు ఏకైక సంతానమైన స్వాతికి కదా చెందేది? నో! స్వాతి ఆడది అందునా పెళ్లైంది. అనగా... అల్లుడే కదా సర్వస్వతంత్రుడు?...

స్వాతి పెద్ద అందగత్తేంకాదు మూతి మీద మీసమున్న మగాడెవరూ స్వాతిని ప్రేమించడు. పెళ్లాడటానికి సాహసించివుండడు. దిక్కైమాలిన మామ ఆస్థి... సంపద చూచి తాను కక్కుర్తిపడి కాళ్లు కడిగించుకున్నాడు. స్వాతి మెడలో మంగళసూత్ర ధారణ చేస్తున్న క్షణానికి...నెత్తిన జీలకర్ర బెల్లం పెడుతున్న మధురక్షణాల్లోనే శపించినాడు శ్రీరామ్... వీలైనంత త్వరలో కోట్లకి పడగలెత్తిన స్వాతి తండ్రికి నూకలు చెల్లిపోవాలని!... యావదాస్తి తన పరంకావాలనీ!

స్వాతికి వంటి నిండా మచ్చలే! చిరుతపులినిపోలి వుంటుంది. మూతిన మీసాలొకటి! ముద్దుగా మీసాల పిల్లి అని పిలుచుకోవచ్చు అనుకున్నాడు పెళ్లి చూపుల నాడే.

శోభనం రాత్రి తనను వందమందికి పైగా వచ్చి చూచి వెళ్లినా ఏ వక్కడికీ నచ్చలేదని, కోటిరూపాయల కట్నం డాడీ కుమ్మరిస్తానని ఆశచూపి నాముందుకు రాలేదనీ ఏడుస్తూ చెప్పిన విషయం తానెన్నటికీ మర్చిపోలేడు.

ఏంతైనా ఆడదికదా? విచారవదనంతో పొంగివచ్చే దు:ఖాన్ని ఆపుకోలేక ప్రయత్నిస్తూ వాస్తవాన్ని తనతో చెప్పిన క్షణంలో 'అయ్యో పాపం' అన్పించింది.

అయినా స్వాతిని దగ్గరకు తీసుకుని హృదయానికి హత్తుకోలేకపోయాడు శ్రీరామ్! అయిష్టంగానే దగ్గరైనాడు. అంతా డబ్బుకోసమే అని మనసుకు నచ్చ చెప్పుకున్నాడు.

మిడిల్‌క్లాస్ ఫ్యామిలీలో పుట్టిన శ్రీరామ్ మెరిట్ స్టూడుంట్ కావటంతో పి.జి. చేసి ఎం.బి.ఏ చేయగలిగాడు. సీదాసాదా వుద్యోగాలెన్ని వచ్చినీ త్రోసిపుచ్చాడు కాదనుకున్నాడు.

వూహ తెల్సిన నాటినుండి బాగా బబ్బున్న మామగారికి అల్లుడు కావాలనే ఆశ శ్రీరామ్‌లో బలీయంగ పీఠంవేసుకుంది.

'పిల్ల అందంగా లేకున్నా... మనసు రాయి చేసుకుని కోటీశ్వరుడైన వ్యాపారవేత్త

విజయరామారావ్ ఏకైక పుత్రికను పెళ్లాడాడు. మగపిల్లలు లేనందున అల్లుడైనా కొడుకైనా తనే అనుకున్నాడు శ్రీరామ్. కానీ... కాళ్ల పారాణి ఆరకముందే విడి కాపురం పెట్టించినందుకు పిల్లనిచ్చిన మామ మీద కోపం పీకలాకా వుండిపోయింది.

మామగారు తనను ఆపేక్షతో దగ్గరకు తీసుకుంటాడని ఆశించాడు. తన కంపెనీకి ఎం.డి. చేస్తాడని వూహించాడు. తాను అనుకున్నదేదీ జరగలేదు. మామగారు అంత తొందరగ ఎవ్వరినీ నమ్మడన్పించింది. కోట్లకు పడగెత్తినా పిల్లికి బిచ్చంపెట్టని పిసినారి!... లోభి!

స్వాతి పెళ్లినాటికే ఇంటర్నేషనల్ కంపెనీలో సి.ఇ.ఓ. గా జాబ్ చేస్తోంది. లక్షాపాతికవేల జీతం... కారు... ఇతరమైన అలవెన్సులతో నెంబర్‌వన్ పొజిషన్లో వుంది.

ఆకారణంగానే శ్రీరామ్ భార్య దయాభిక్ష మీద కాలక్షేపం చేయాల్సివస్తోంది.

అత్తమామలు లోకల్‌గ వుంటున్నందుకు వారానికోమారు వచ్చి పలుకరించిపోతుంటారు.

శ్రీరామ్‌కు జాబ్ చేయటం బొత్తిగా ఇష్టంలేదు. చేస్తే... మామగారి కంపెనీకి ఎం.డి. కావాలి! దట్సాల్!!. ఆయనగారి చావుకోసం కళ్లల్లో వత్తులేసుకుని పరీక్షిస్తున్నాడు. ఈ నిజం తనొక్కడికే తెల్సు!

మామగారు ఆస్తమా పేషెంట్! ఏ క్షణాన్నైనా టపాకట్టచ్చు! అత్తగారికి మోకాళ్ల నొప్పులు! ఫారిన్‌వెళ్లి స్టీల్‌రాడ్ వేయించు కొచ్చినా ఆమె పరిస్థితి ఆశించినంతగ మెరుగుపడలేదు.

X X X

'భార్య సంపాదిస్తుంటే పడి తింటూ బేవర్స్‌గ బతకటానికి సిగ్గుగాలేదూ?- హైలీక్వాలిఫైడ్ కదా? ట్రైచేస్తే మంచి వుద్యోగం రాకపోతుందా?...'

'నువ్వు చేస్తుంటివి కదా మహాగొప్ప వుద్యోగం!... ఇద్దరం కష్టపడటం దేనికి? అందుకే నేను రెస్ట్ తీసుకుంటున్నాను ప్రస్తుతానికి. నా నెల సంపాదన? నువ్వే నా 'ఎ.టి.ఎమ్.' వి ! నీ ముఖానికి 'స్వాతి' పేరు అస్సలు సూటవలేదు. నిన్ను తాటకి అని పిలవనా... లేకపోతే పూతన అని ముద్దుగా పిల్చుకనేదా?-

'ఆల్‌రెడీ రెండు పేర్లు పెట్టారుగా 'మీసాల పిల్లి, చిరుతపులి అని. ఇంకా కొత్త పేర్లెందుకలెండి...'

ఆమాటకి శ్రీరామ్ పగలబడి నవ్వాడు!

'నవ్వకండి!... కాలుద్ది!- తమరు మాత్రం బుద్ధిమంతులా ఏం? అన్నీ బ్యాడ్ హేబిట్సే!. పేకాట వారు...తాగుతారు... స్మోక్ చేస్తారు... వాట్‌నాట్?- మిమ్మల్ని కట్టుకున్నందుకు నా చెప్పుతో నే కొట్టుకోలన్పిస్తుంది...' తాషామరపా వాయించింది.

'రాముడి పేరు పెట్టటం మావాళ్ల తప్పే! కాదనను! కానీ నిన్ను చేసుకోవటం వుంది చూశావ్... జీవితంలో మర్చిపోలేని ఘోరమైన నేరం కదూ?- అద్సరేగాని ఓ ఫైవ్ తౌజండ్ ఇటివ్వు' అటు తిప్పి ఇటు తిప్పి ఇండెంట్ పెట్టాడు.

'ఉద్యోగం సద్యోగం లేని మీ వంటి వారికి డబ్బుతో ఏం అవసరం?-'

'వేళాకోళమా?- ఇప్పుడేగా... నాకున్న చెడ్డ అలవాట్ల లిస్ట్ ఏకరువుపెట్టావ్!- వాటికోసమే అర్థింపు...'

మీతో నాకీ బాధ బ్రతికినన్నాళ్లూ తప్పదు...' ఆఫీసుకు బయల్దేరబోతూ పర్స్‌లోంచి ఐదు వెయ్యిరూపాయలు భర్త దోసిట్లో వుంచి ముందుకు సాగిపోయి పోర్టికోలో వున్న కారెక్కింది.

ఆ రాత్రి భర్తకు దగ్గఐ 'శ్రీరామ్... మనపెళ్లై ఏడాది దాటినా నాడుపునొక కాయనందుకు మమ్మీ తెగ వర్రీ అవుతోంది నీకు తెల్సా!...' గోముగ అంది స్వాతి.

'మనిద్దరం చాలకనా... పిల్లలు? మనకు పిల్లలు కావాలనుకుంటే.. మీ డాడీతో చిప్పి నన్ను మీ కంపెనీకి ఎం.డి.ని వెంటనే చెయ్యమని చెప్పు! నెల తిరక్కుండానే నీకు వేవిళ్లు మొదలవుతాయ్!...'

'నువ్వెప్పుడూ పాడే పాతపాటేగా ఇది! డాడీ నిన్ను ఎం.డి.ని చెయ్యడు... మనకు పిల్లలు పుట్టరు! అద్సరేగానీ... మొన్న డాడీ వచ్చినపుడు నువ్వు ఆవిధంగా మాట్లాడటం ఆయనకు బొత్తిగా నచ్చలేదు శ్రీరామ్...'

'లేకపోతే ఏంటి? - కోటీశ్వరుడైన పిల్లనిచ్చిన మామగారు... నెలకు లక్షకుపైగా జీతం వచ్చే నువ్వు వుండగ... ఇంక నేనెందుకే కష్టపడి సంపాదించటం? ఎవరిని వుద్ధరించనూ అని?-'

'బాగుంది నీవరస! నీ జీతం నీకొస్తుంటే నీ ఇష్టం వచ్చినట్టు నీ అవసరాలకు నువ్వు ఖర్చుపెట్టుకోవచ్చు. నన్ను అడుక్కోవలసిన అవసరమే వుండదు...'

'ఓ పని చెయ్యవే పూతనా... నీ నెలజీతంలో సగం ప్రతి మంత్ నా బ్యాంక్

ఎకౌంట్లో వెయ్! అప్పుడు అడుక్కోవలసిన అవసరంగానీ... నిన్ను అడగాల్సిన అగత్యంగానీ వుండనే వుండదు ఏమంటావ్...'

అబ్బా... మీరు మాహా మొండి మనిషండి!'

'నీ శాలరీ అంతా తెచ్చి నా చేతికిచ్చెయ్. ఇంటి ఖర్చు నేనే చూచుకుంటాను. నీక్కావాలంటే పాకెట్ మనీ క్రింద అయిదో పదో ఇస్తూంటాను...'

'మీతో వాదించి గెలవటం నావల్ల కాదు...'

'అందుకే మీ డాడీ కంపెనీకి నన్ను ఎం.డి. చెయ్యమను. నేను నోరెత్తితే అప్పుడడుగు. ఇంకో ఏడాది చూస్తా... నన్ను మీ డాడీ ఎం.డీ. చెయ్యకపోతే.. అప్పుడు చెప్తా నీపని... నీ డాడీ పని! 'శ్రీరామ్ అంటే అల్లాటప్పా అల్లుడు కాదే... రావణాసురుడు!...' మీసం మెలేశాడు.

'లా చదివిన మీతో ఎవ్వరూ వాదించి గెలవలేరు. పోనీ నల్లకోటేసుకుని కోర్టుకైనా వెళ్ల కూడదూ?...'

'కోర్టుకా? మన స్టేటస్‌కి కోర్టుకెళ్లాలంటే మినిమం ఒక ఫోర్‌వీలరుండాలి! పాకెట్లో రెండుద మూడు క్రెడిట్ కార్డుండాలి. స్టేటస్ లేకుంటే చెట్టు క్రింద ప్లీడర్ కింద లెఖ!... ఐ డోన్ట్ లైక్!!-'

'డాడీతో చెప్పి ఒక కోటిప్పిస్తాలెండి...'

'కోటా! అంటే నల్లకోటా?..' నవ్వు ఆపుకోలేకపోయాడు శ్రీరామ్.

'అద్సరే... రేపు సన్డే కదా... ఎటైనా వెళ్దామా?..'

'బైటికా... నీతోనా?... నోనోనో!'

'అదేంటి...' చిన్నబుచ్చుకుంది.

'రేపు మనమ్యారేజ్‌డే కదా? మర్చిపోయావా? - కుక్‌తో చెప్పి స్పెషల్ అయిటమ్స్ లైక్... చికెన్ ఫ్రై... చికెన్ రోస్ట్... ఎగ్‌బిర్యానీ... బొమ్మిడాయిల పులుసు... రెండు స్వీట్స్ చేయించు... మీ మమ్మీ డాడీ కూడా వస్తారు కూడాను.

'వాళ్లు రారే...'

'ఏం?-'

'డాడీ ఫారిన్ టూర్ వెళ్లారు బిజినెస్ పనిమీద మమ్మీకి ఆరోగ్యం సరిలేదట... కేవలం మనిద్దరికోసం అన్ని ఐటెమ్స్ అవసరమా?- అద్సరే... నాకో ఆలోచన వచ్చింది...'

'నీకు వుద్యోగం సద్యోగం ఎట్లాగూ లేదు కనుక బార్ కమ్ రెస్టారెంట్ నీచేత పెట్టించాలని వుంది. వాట్ డు యూ సే?

'ఏంటీ వెటకారమా? అదేం వద్దుగానీ... నాబంగారు బాతూ... వచ్చే ఫస్ట్ నుండి నీ చేతికి జీతం రాగానే నెల నెలా ఓ యాభైవేలు నా అకౌంట్‌లోకి ట్రాన్స్‌ఫర్ చేస్తూండు...'

'ఇదీ బాగనే వుంది నువ్వడగడం... నేను లేదనటం ప్రాబ్లమేవుండదు.

\+ \+ \+

మామగారు ఎప్పుడు పోతాడో?... ఆయన బ్యాంకు లాకర్స్‌లో వుండే బ్లాక్‌మనీ... గోల్డ్ బిస్కట్స్... విల్లాలు.. గెస్ట్‌హౌస్‌లు.. ఎప్పుడు తనపరం కానున్నాయో? ఆయన ఠపీమంటే తనే కంపెనీలన్నింటికీ ఛైర్మన్‌క! ఫారిన్ టూర్స్‌తో ఎప్పుడూ బిజీగా వుండచ్చు. ఒక్కో కంట్రీలో ఒక్కో దాన్ని పెళ్లాడేయచ్చు! ఓహ్!... అ సుఖం సరదా ఆనందమే వేరు!. మాటలకు అందనిది! అనిర్వచనీయమైనది!

అంకుల్ ఫారిన్ టూర్లో వుండగానే ఛెస్ట్ పెయిన్ వచ్చిన అత్తగారిని సడన్‌గ అపోలో హాస్పిటల్లో ఎడ్మిట్ చేఆల్సివచ్చింది. మామగారిని కాంటాక్ట్ చేసేలోపే అత్తగారు 'హరా' అంది.

హమ్మయ్య ఒక వికెట్ పడిపోయిందన్పించింది శ్రీరామ్‌కు! మనసు నిండా ఆనందమే ఆనందం! పైకి మాత్రం విచారవదనంతో వున్నవాడిలా నటిస్తున్నాడు.

తల్లి అకస్మాత్తుగ చనిపోయినందుకు... సమయానికి డాడీ కూడా దగ్గర్లేనందుకు స్వాతి ప్రాణం విలవిల్లాడిపోయింది. భార్యను ఓదార్చటం శ్రీరామ్ వల్లకావటం లేదు.

మన మెసేజ్ అంకుల్‌కు అందిందా? నువ్వు కాంటాక్ట్ చేసి విషయం చెప్పావా?..' వీపు నిమురుతూ అడిగాడు.

'డాడీ నెంబర్ కలవటం లేదు శ్రీరామ్. ఎన్నోసార్లు ట్రైచేశాను. చేసి చేసి విసుగొస్తోంది...' కళ్లు తుడుచుకుంటూ చెప్పింది.

'మరి అంకుల్ వచ్చేదాకా ఆంటీ డెడ్ బాడీని ఎక్కడ వుంచటం? నట్టింట్లో పెట్టుకోలేంకదా?...' 'మనకు బోలెడు గెస్ట్‌హౌస్‌లున్నయ్. వాటిల్లో దేంట్లోనో దాంట్లో పెడదాం శ్రీరామ్...'

'వద్దు! అలాచేస్తే ఆ గెస్ట్‌హౌస్‌ను పాడుబెట్టాల్సివస్తుంది స్వాతీ...'

'మరేం చేద్దాం!-'

'మీ డాడీ వచ్చేదాకా హాస్పిటల్ మార్చురీలోనే వుంచుదాం...'

'ఇంత సంపద వుండీ మమ్మీని మార్చురీలో ఒ అనాధ శవంలో వుంచటానికి నాకు మనసొప్పటంలేదు. - ఏది ఏమైనా గాని డెడ్ బాడీని మన బంగళాకు తరలిద్దాం!...' తెగేసి చెప్పింది స్వాతి.

'స్వాతి సెల్ రింగ్ వచ్చింది డాడీతో కాంటాక్ట్ రావటంతో దుఃఖం మరింత పెల్లుబికి విషయం చెప్పింది. భార్య చనిపోయిందనే విషయం తెల్సి షాక్‌కు గురైనాడు. శ్రీమతి భౌతిక కాయాన్ని బంగళాకు చేర్చమని... తన ఫ్లైట్ మరో నాలుగు గంటల్లో ల్యాండ్ అవుతుందని చెప్పటంతో స్వాతి హృదయం తేలికపడ్డట్టన్పించింది.

మామ మహాశయుడు ఎప్పుడుపోతాడో? ఎప్పడు ఆస్థి తనపరం అవుతుందోనే ఆలోచన్ల నడుమ ఆంటీ డెడ్‌బాడీని బంగళాకు చేర్చటం జరిగింది.

దుఖం నుండి తెప్పరిల్లుకుని తండ్రి రాక కోసం ఎదురు చూస్తున్న స్వాతి శ్రీరామ్‌లు టి.వీ. చూస్తున్నారు డైవర్షన్ కోసం!

అరబ్ ఎమిరేట్ నుండి ఇండియా వస్తున్న ఫ్లైట్ ల్యాండింగ్ క్రాష్ అయిన కారణాన అందులో వ్నే నూట పాతిక మంది ప్రయాణీకులు అగ్నికీలల్లో భస్మీపటలమైనారనే విసయం టి.వీ. టెలికాస్ట్ ద్వారా తెలుసుకున్న స్వాతి కుప్పకూలింది.

'ఏమిటి స్వాతీ... అంకుల్ ఫ్లైట్ యాక్సిడెంట్‌కు గురయ్యారా? ఓ గాడ్... ఎంత షాకింగ్ న్యూస్...'

తల్లీ తండ్రీ ఒకేరోజు మరణించినందుకు భోరున విలపించింది స్వాతి.

పైకి విచారవదనంతో వున్నా మనసులో సంబరపడ్డాడు శ్రీరామ్ మామగారి యావదాస్తికి తాను అనుభవించబోతున్నందుకు.

అంతా అనుకున్నట్టే జరిగింది. తన ప్రిడిక్షన్ నూటికి నూరుపాళ్లు కరెక్టేనన్పించింది. కోరిక నెరవేరింది.

అత్తమామలకు ఏకకాలంలో తలకొరివి అల్లుడిగా తాను పెట్టాల్సివచ్చినందుకు బాధపడలేదు శ్రీరామ్.

---సమాప్తం---